

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 28, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :36 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..
# శత్రువు కాదు



- కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిది
- కేసీఆర్‌ను ఇప్పటికే రెండు సార్లు ఓడించా
- గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు
- అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన
- సీఎం రేవంత్ రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే నని, శత్రువు కాదని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు.

రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

వార్త 2లో



### పాక్ తగిన మధ్యవర్తి కాదు.. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడి ఆరోపణ..

అమెరికా-ఇరాన్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించి అంతర్జాతీయంగా శాంతి దూతగా పేరు తెచ్చుకోవాలనుకుంటున్న పాకిస్థాన్‌కు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్‌ను పూర్తిగా నమ్మలేమని ఇటీవల అమెరికా నాయకులు, మాజీ ఆర్మీ అధికారులు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. పాక్ తగిన మధ్యవర్తి కాదని అభిప్రాయపడ్డారు.ఇరాన్ జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిషన్‌కు అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న ఇబ్రహీం రెజాయీ.. మధ్యవర్తిగా పాక్ పాత్రపై అనుమానం వ్యక్తం చేశారు.

వార్త 2లో




### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు.. పోలీసుల అలర్ట్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు ఈరోజు(సోమవారం) బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

2

### మా-మాటి-మనుష్ విజయం
## ఖాయం: మమత



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా-మాటి-మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారంనాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త 2లో

### ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణ
## స్వీకారం.. హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా ఈరోజు (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు.



వార్త 2లో



2

### బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. కేటీఆర్, హరీశ్‌రావు భావోద్వేగ ట్వీట్లు

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెడుతోంది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీశ్‌రావు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు.



2

### తెలంగాణను పట్టాలెక్కించేందుకు మరోసారి పోరాటం చేస్తాం : కేటీఆర్

### అంబర్‌పేటలో ఓ షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్:

అంబర్‌పూటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చే నంబర్ కూడలి వద్ద ఓ షోరూమ్‌లో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. షోరూమ్ పక్కనే నివాస సముదాయాలు ఉండటంతో.. వారిని అక్కడి నుంచి తరలిస్తున్నారు.

### 15 ఏళ్లు.. టిఎంసి ఏం చేసిందో
## ఒక్కసారైనా చెప్పిందా?: మోడీ

బిహార్, ఒడిశాలో కమలం వికసించిందని.. ఇప్పుడు బెంగాల్ వంతు అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జనసంఘ్ కు బెంగాల్ పుట్టినిల్లు అని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమబెంగాల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల భద్రత కోసం దీదీ సర్కార్ ఏం చేయలేదని, టిఎంసి రైతులు, యువత కోసం చేసిందేమి లేదని విమర్శించారు.



2



2

### పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల

రైతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అన్నదాతలు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే.. శత్రువు కాదు

### కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిది
### కేసీఆర్‌ను ఇప్పటికే రెండు సార్లు ఓడించా
### గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు
### అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన
### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే నని, శత్రువు కాదని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు



అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

**వాళ్ళంతా ఒక్కటే..**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయని అన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్‌కు ఓటమి కొత్తేమీ కాదు..**

కేసీఆర్‌ను ఇప్పటికే రెండు సార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వం నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాక్ తగిన మధ్యవర్తి కాదు.. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడి ఆరోపణ..

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించి అంతర్జాతీయంగా శాంతి దూతగా పేరు తెచ్చుకోవాలనుకుంటున్న పాకిస్థాన్‌కు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్‌ను పూర్తిగా నమ్మలేమని ఇటీవల అమెరికా నాయకులు, మాజీ ఆర్మీ అధికారులు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. పాక్ తగిన మధ్యవర్తి కాదని అభిప్రాయపడ్డారు.ఇరాన్ జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిషన్‌కు అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న ఇబ్రహీం రెజాయి.. మధ్యవర్తిగా పాక్ పాత్రపై అనుమానం వ్యక్తం చేశారు. తమకు పాకిస్థాన్ మిత్ర దేశమని, అయితే ప్రస్తుతం ఆ దేశ నేతలు అమెరికా పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు.'పాకిస్థాన్ మనకు మంచి మిత్రదేశం. పొరుగు దేశం కూడా. కానీ అది చర్చలకు సరైన మధ్యవర్తి కాదు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత దానికి లేదు. వారు ఎల్లప్పుడూ ట్రంప్ ప్రయోజనాలనే పరిగణనలోకి తీసుకుంటారు. అమెరికన్ల కోరికలకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడరు' అని విమర్శించారు. ఇరు దేశాలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఇరాన్ వైపు పాక్ ఒక్కసారి కూడా మాట్లాడలేదని రెజాయి గుర్తు చేశారు . లెబనాన్‌పై దాడులు, ఇరాన్ ఆస్తులను ఫ్రీజ్ చేయడం సహా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న పనుల గురించి పాక్ ఇప్పటివరకు ప్రశ్నించలేదన్నారు. మధ్యవర్తి నిష్పక్షపాతంగా ఉండాలని, ఎల్లప్పుడూ ఒక పక్షం వైపు మొగ్గు చూపకూడదని అన్నారు.

## మా-మాటి-మనుష్ విజయం ఖాయం: మమత

కోల్‌కతా: న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా–మాటి–మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ  అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా–మాటి–మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారంనాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడనుండటంతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రజలను ఉద్దేశించి మమతాబెనర్జీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.  ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్‌కు గర్వకారణమని, బెంగాల్ వారసత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమత బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరిస్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు బెంగాల్ ప్రజలకు రక్షణకవచమని, వీటిని అడ్డుకోవడం భూప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదని అన్నారు.  రాష్ట్ర అభివృద్ధి, శాంతి, ప్రగతికి అండగా ప్రజలు నిలబడతారనే నమ్మకం తనకు ఉందని మమత బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. 'మన భాష, మన సంస్కృతి, గర్వించదగిన ఈ నేల వారసత్వాన్ని మనం పరిరక్షించుకోవాలి. కులం, మతం, భాష, నేపథ్యంతో సంబంధం లేకుండా ఈనెల 29న ప్రజలంతా జోరఫూల్ (రెండు పువ్వులు) గుర్తుకు ఓటు వేసి మా–మాటి–మనుష్ అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాలి' అని మమత బెనర్జీ కోరారు.  నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈనెల 29న జరుగనున్న తుది విడత పోలింగ్‌లో భవానీపూర్ నియోజకవర్గం కూడా ఉంది. రెండు విడతలుగా నిర్వహిస్తున్న ఈ పోలింగ్‌లో తొలి విడత పోలింగ్ ఈనెల 23న జరిగింది. అనూహ్యంగా 93 శాతం పోలింగ్ నమోదైంది. అయితే భారీ పోలింగ్ తమకే అనుకూలమని, పోలింగ్ జరిగిన 152 నియోజకవర్గాల్లో 110 స్థానాలను తాము గెలుచుకోనున్నామని బీజేపీ ధీమా వ్యక్తం చేసింది. బీజేపీ వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వరుసగా నాలుగోసారి టీఎంసీ అధికారంలోకి రానుందని చెప్పింది. మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణ స్వీకారం.. హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా ఈరోజు (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు.

**మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా: మంత్రి అజారుద్దీన్**

తాను కెప్టెన్ కాదని.. తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్లీన్‌బౌల్డ్ ఉండదని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చూస్తూ, ఆడుకుంటూ వెళ్లాలని అన్నారు. తనకు పొలిటికల్ ఫ్యాన్స్ కంటే.. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువ అని తెలిపారు. పొలిటికల్ ఫ్యాన్స్‌ను కూడా తాను పెంచుకుంటానని తెలిపారు. తనకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు తన కోసం చాలా చేశారని ప్రస్తావించారు. ప్రజల కోసం ఇంకా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు. మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల కోసం చాలా సహాయం చేశారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు ఏమైనా మాట్లాడటం సహజమని పేర్కొన్నారు.

**నాకు మంత్రి పదవిపై ఆశ లేదు: కోదండరాం**

తనకు మంత్రి పదవిపై ఆశ లేదని ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు.



## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు.. పోలీసుల అలర్ట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

: హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు ఈరోజు(సోమవారం) బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ –మెయిల్ అని నిర్ధారించారు.

**పోలీసుల దర్యాప్తు..**

ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ –మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## 15 ఏళ్లు.. టిఎంసి ఏం చేసిందో ఒక్కసారైనా చెప్పిందా?: మోడీ

పశ్చిమ బెంగాల్:న్యూస్‌వార్ ప్రతినిధి

బిహార్, ఒడిశాలో కమలం వికసించిందని.. ఇప్పుడు బెంగాల్ వంతు అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జనసంఘ్ కు బెంగాల్ పుట్టినిల్లు అని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమబెంగాల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల భద్రత కోసం దీదీ సర్కార్ ఏం చేయలేదని, టిఎంసి రైతులు, యువత కోసం చేసిందేమి లేదని విమర్శించారు. బూతులు తిట్టడం, అబద్ధాలు చెప్పడమే టిఎంసి విధానం అని మండిపడ్డారు. 15 ఏళ్లు ఏం చేశారో టిఎంసి ఒక్కసారైనా చెప్పిందా? అని రిపోర్టు కార్డును ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత లేదా? అని మోడీ ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ సిఎం మమత బెనర్జీకు 15 ఏళ్లు అవకాశం ఇచ్చారని, టిఎంసి తన సిండికేట్ ను విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని, టిఎంసి సిండికేట్ ను ఓడించాలని సూచించారు. బెంగాల్ యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తామని, ఇది మోడీ గ్యారెంటీ అని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. కేటీఆర్, హరీశ్‌రావు భావోద్వేగ ట్వీట్లు

హైదరాబాద్,న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి  నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెడుతోంది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీశ్‌రావు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు.

**బీఆర్ఎస్‌ది ఓ విప్లవం: కేటీఆర్**

బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవంగా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగమించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణను పట్టాలెక్కించేందుకు మరోసారి పోరాటం చేస్తాం : కెటిఆర్

హైదరాబాద్: (న్యూస్‌వార్ ప్రతినిధి

త్యాగాల పునాదుల మీద పార్టీ బిఆర్ఎస్ ఏర్పడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. దశాబ్దాలుగా, అన్యాయానికి గుర్రై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండా గులాబీ జెండా అని కొనియాడారు. తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను కెటిఆర్ ఆవిష్కరించారు. సీనియర్ నేతలు పాల్గొన్నారు. జై కెసిఆర్, జై బిఆర్ఎస్ నినాదాలతో తెలంగాణ భవన్ మార్మోగుతుంది. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. 25 సంవత్సరాల్లో అరుదైన చరిత్ర కలిగిన పార్టీ బిఆర్ఎస్ అని స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగినప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చని కెటిఆర్ తెలియజేశారు. మాజీ సిఎం కెసిఆర్ 25 ఏళ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తారని, 14 సంవత్సరాలు తెలంగాణ జాతిని పార్టీ ఐక్యం చేసిందని అన్నారు.

## పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల

ఖమ్మం జిల్లా,

రైతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అన్నదాతలు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రఘునాథపాలెంలోని రైతువేదిక వద్ద రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని శాస్త్రవేత్తలంతా కూడా గ్రామంలో ఉంటున్నారని తెలిపారు. రైతులకు యంత్రాలు అందజేయాలని తాము చూస్తున్నామని అన్నారు.ఎప్పుడు ఏ విత్తనం వేయాలో.. ఏ కాలంలో ఏ విత్తనం వేస్తే మంచిదనే విషయాలను శాస్త్రవేత్తలు చెబుతారని తెలిపారు. పామాయిల్ కూడా పండించాలని.. రఘునాథపాలెం మండలం తెలంగాణలోనే నంబర్ వన్‌గా ఉండాలని ఆకాంక్షించారు. పామాయిల్ సాగుకు సబ్సిడీ, రైతుబంధు వస్తోందని స్పష్టం చేశారు. పామాయిల్ పంట వేస్తే అంతరపంటలు వేయ్యొచ్చని... రైతులు ఎక్కడ కష్టపడొద్దని చెప్పుకొచ్చారు. కేంద్రప్రభుత్వం పెట్రోల్ కొరత తీసుకువస్తోందని.. తెలియకుండా రేట్లు పెంచుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన బిసి విద్యార్థులందరికీ అభినందనలు: పొన్నం

హైదరాబాద్:

బిసి గురుకుల విద్యాసంస్థల్లో చదివి, ప్రతిభతో వివిధ ఉద్యోగాలను సాధించిన విద్యార్థులందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సోమవారం తన ఫేస్ బుక్ ఖాతాలో పొన్నం పోస్టు చేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణకు ఇది ప్రతిఫలం అని, గ్రామీణ, పేద కుటుంబాల నుండి వచ్చి ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా గొప్ప విషయం అని ప్రశంసించారు. విద్యార్థులు సాధించిన విజయాలు మీ కుటుంబాలకు మాత్రమే కాకుండా మొత్తం బిసి సమాజానికి గర్వకారణమన్నారు. ఈ విజయాలు మరెంతో మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, ఇంకా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం బిసి విద్యార్థుల విద్య, ఉపాధి, సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, గురుకుల వ్యవస్థ ద్వారా నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు మార్గదర్శకత్వం అందిస్తున్నామని పొన్నం తెలియజేశారు. ఇలాంటి విజయాలను విద్యార్థులకు మరింతగా చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల అందరి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి పొన్నం అభినందనలు తెలిపారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

# పలు చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్

## సంపాదకీయం...

# తెలంగాణకు అన్నింటా మొండిచెయ్యే!

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొంది ఇప్పటికే పుష్కర కాలం గడిచింది. ఈ 12 ఏండ్లలో బిల్లుకు రెండుసార్లు సవరణలు జరిగినాయి. ఈ రెండు సందర్భాలలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలను తీర్చడానికి తప్ప తెలంగాణకు ప్రయోజనం చేకూర్చే ఒక్కటంటే ఒక్కటి కూడా ఆ సవరణల్లో చోటు చేసుకోలేదు. మొదటి సవరణ మే 2014 జరిగింది. అప్పటికి తెలంగాణ రాష్ట్రం ఇంకా ఏర్పడనే లేదు. ఎన్నికలు జరిగి తెలంగాణలో కొత్త ప్రభుత్వం జూన్ 2న ప్రమాణ స్వీకారం చేయవలసి ఉన్న సందర్భంగా ఈ సవరణ బిల్లు ఆర్డినెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ సవరణలో చేసింది ఏమిటో అందరికీ తెలిసిందే. ఖమ్మం జిల్లాలో ఉన్న ఏడు మండలాలను (చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, నెల్లిపాక, భద్రాచలం పట్టణం మినహాయించి భద్రాచలం, బూర్గంపాడు, కుకునూరు, వేలేరుపాడు) తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరపకుండానే చంద్రబాబు నాయుడు ఒత్తిడికి తలొగ్గి మోడీ ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఇవన్నీ పోలవరం ప్రాజెక్టు ముంపులోకి వచ్చే ప్రాంతాలు కావడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే వీటిని లాగేసుకోవాలన్న కుట్ర ఇందులో దాగి ఉంది. అప్పుడు తెలంగాణ సమాజం తీవ్రంగా స్పందించింది. తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు తెలంగాణ బంద్ సంపూర్ణంగా జరిగింది. అయినా కూడా మోడీ ప్రభుత్వం ఎపి ప్రభుత్వానికి అనుకూలంగా తర్వాతి కాలంలో పార్లమెంట్‌లో సవరణ బిల్లు పెట్టి ఆమోదించింది. అట్లా ఖమ్మం జిల్లాలో ఉన్న 7మండలాలే కాదు 350 మెగావాట్ల లోయర్ సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టు కూడా తెలంగాణ చేజారిపోయింది. ఏప్రిల్ 2026 లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ప్రతిపాదిస్తూ రెండవ సవరణను ఆమోదించింది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణం చుట్టూ రామాలయ భూములు భూములు ఉన్న 5 గ్రామాలను (ఏటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు) తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఎన్నో ఏండ్లుగా ఉన్నది. కనీసం ఈ రెండవ సవరణ సందర్భంగా అయినా ఈ అంశాన్ని బిల్లులో చేర్చమని ఎవరూ అడగనే లేదు. ఈ రెండు సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మోడీ ప్రభుత్వం అసలే పరిగణనలోకి తీసుకోలేదు బిల్ ఆమోదం పొందేకంటే ముందే, బిల్లు మొత్తం ఎపికి అనుకూలంగా రూపొందింది కాబట్టి అందులోని లోపాలను సవరించమని తెలంగాణ ఉద్యమ నాయకత్వం కేంద్ర ప్రభుత్వ నాయకులను కోరింది. కాని వారు మీకు సవరణలు కావాలా? బిల్లు ఆమోదం కావాలా? అని నిలదీసినప్పుడు ఇక ఆ లోపాలతోనే బిల్లు ఆమోదానికి తెలంగాణ ఉద్యమ నాయకత్వం అంగీకరించక తప్పలేదు. బిల్లులోని లోపాలను సవరించే అవకాశాలు రెండుసార్లు వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ నాయకులు, ఇప్పటి కాంగ్రెస్, బిజెపి నాయకులు నిమ్మకునీరెత్తినట్టు ఉండిపోయారు తప్ప నోరువిప్పి అడగలేకపోయారు. ముఖ్యంగా సాగునీటి రంగానికి సంబంధించి పొందుపరచిన క్లాజుల్లో బిల్లులో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగానే కనిపిస్తున్నది. మొదటగా ప్రస్తావించుకోవలసింది.. బిల్లులో క్లాజ్ 90 లో పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్ర పాలక వర్గాలకు తెలంగాణకు కూడా ఒక జాతీయ ప్రాజెక్టు ఇవ్వాలన్న విచక్షణ లేకుండా పోయింది. వారికి లేకున్నా తెలంగాణ నాయకులు ఎందుకు అడగలేకపోయినారు? అడగకపోతే అమ్మైనా అన్నం పెట్టదు అన్న సామెత ఉండనే ఉన్నది. అడిగే వాళ్ళు లేకపోతే కేంద్ర పాలక వర్గాలకు సోయి ఎక్కడనుంచి వస్తుంది? ప్రాణహిత –చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు అప్పటికే నిర్మాణంలో ఉన్నది. ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించమని డిమాండ్ చేసి ఉంటే రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరిగి ఉండేది. మహారాష్ట్ర అభ్యంతరాలకు అవకాశం ఉండేది కాదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా కెసిఆర్ ప్రభుత్వం కూడా ప్రాణహిత– చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించమని మోడీ ప్రభుత్వాన్ని కోరింది. కాని వారు మన డిమాండ్‌ను పట్టించుకోనే లేదు. పైగా పోలవరం తర్వాత దేశంలో ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే విధానం మాకు లేదు అని ఆనాటి కేంద్ర జలవనరుల మంత్రి నితీన్ గడ్కరీ పార్లమెంట్‌లోనే ప్రకటించారు. కాని ఆ తర్వాత గడ్కరీ ప్రకటనకు విరుద్ధంగా బిజెపి పాలిత రాష్ట్రమైన కర్నాటకకు అప్పర్ భద్రా ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించింది. బడ్జెట్లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. బిజెపి పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ లో కేన్ బెత్వా ప్రాజెక్టుకు, ఉత్తరాఖండ్‌లో లోకేశ్వర్ వ్యాసి ప్రాజెక్టులను కేంద్రం జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించింది. ప్రాణహిత– చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం వలన తలెత్తిన పరిణామాలు అందరికీ తెలిసినవే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వమని 2024లో కేంద్రాన్ని కోరడం జరిగింది. ఆ తర్వాత ప్రస్తుత సవరణ బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు 17 మంది తెలంగాణ లోక్ సభ సభ్యులలో ఒక్కరంటే ఒక్కరు కూడా పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ క్లాజు చేర్చమని అడిగిన పాపాన పోలేదు. మన ప్రజా ప్రతినిధులకు ఆ సోయి ఉంటే కదా! ఇక రెండవది .. బిల్లులోని 11వ షెడ్యూల్‌లో 10వ పేరాలో 6 ప్రాజెక్టుల పేర్లు పేర్కొనడం జరిగింది. వాటిని విభజన తర్వాత కూడా కొనసాగించుకునే వెసులుబాటు ఈ పేరా ద్వారా లభించింది. అవి ఎపికి చెందిన హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరునగరి, వెలుగొండ ప్రాజెక్టులు; తెలంగాణకు చెందిన కల్వకుర్తి, నెట్టెంపాడు మాత్రమే ఉన్నాయి. నిజానికి ఇది అసంపూర్తి జాబితా. అసెంబ్లీకి రిఫర్ చేసిన ముసాయిదా బిల్లులో ఈ పేరా లేదు. ఆ తర్వాత ఆంధ్రా నాయకుల ఒత్తిడి మేరకు హడావుడిగా తుది బిల్లులో చేర్చడం జరిగింది. ఇందులో ఉమ్మడి రాష్ట్రంలోనే ఆమోదం పొందిన ఎస్ఎల్‌బిసి, పాలమూరు– రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను చేర్చలేదు. ఇవన్నీ కృష్ణా బేసిన్ ప్రాజెక్టులే.



ఇక గోదావరి బేసిన్ ప్రాజెక్టుల ఊసే లేదు. ఈ అసంపూర్తి జాబితాను సవరించమని అడిగినప్పటికీ బెదిరించారు తప్ప తెలంగాణకు మేలు చేసే క్లాజులను పెట్టలేకపోయారు కేంద్ర పాలక వర్గాలు. రెండు సవరణల సందర్భంగా కూడా పేరా 10లో తెలంగాణ ప్రాజెక్టులను చేర్చమని అడిగిన వారు ఎవరూ లేరు. మరిన్ని కనుగొనండి వాతావరణ పరికరాలు రాజకీయ విశ్లేషణ కోర్సులు లైవ్ అప్‌డేట్స్ ఇక మూడవది.. చట్టంలోని క్లాజ్ 89లోనే కృష్ణ జలాల నీటి పంపిణీ అంతర్రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కార చట్టం, 1956 సెక్షన్ 3 ప్రకారం కొత్త ట్రిబ్యునల్ ద్వారా జరగాలని పేర్కొని ఉంటే ఈనాడు రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ వ్యవహారం పరిష్కారం అయి, రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు సమసిపోయేవి. కేంద్ర పాలక వర్గాలు ఈ రకమైన క్లాజును పెట్టకుండా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు ప్రాజెక్టుల వారీగా నీటి పంపిణీ చెయ్యమని చెప్పిందే తప్ప రెండు రాష్ట్రాల మధ్య పునఃపంపిణీ చేయమని ఆదేశించలేదు. బిల్లులో ఈ లోపం కారణంగా అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద పరిష్కార చట్టం, 1956 సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ ద్వారా విచారణకు ఆదేశాలు పొందడానికి తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు 9 ఏండ్లు కేంద్ర ప్రభుత్వంతో పోరాడవలసి వచ్చింది. ఎట్టకేలకు పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అక్టోబర్ 2023లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అదనపు ఱశీ= జారీ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ విచారణ ఇంకా కొనసాగుతున్నది. తీర్పు రావడానికి ఎంత సమయం పడుతుందో ఆ దేవుడికే ఎరుక.

## బారులు తీరిన వాహనదారులు పెట్రోల్, జీజిల్ కోసం అగచాట్లు

**అమరావతి,**




ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాల్లో అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో ఇంధనం కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని సమాచారం. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోవడంతో వాహనదారులు బంకుల వద్ద నిరాశగా వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల బంక్ సిబ్బందితో వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా ఆయిల్ కంపెనీలు అప్పు ప్రతిపాదికన ఇంధన సరఫరాను నిలిపివేయడమేనని తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు చెల్లించిన తర్వాతే సరఫరా పునరుద్ధరిస్తామని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్లు సమాచారం. పాత బకాయిల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందని తెలుస్తోంది. ఇక నష్టాలు, పరిశ్రమల్లో వినియోగం తగ్గుదల కూడా సరఫరాపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కొండపల్లి పారిశ్రామిక వాడ సమీపంలో భారీ సంఖ్యలో ట్యాంకర్లు నిలిచిపోయాయి. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ట్యాంకర్లు స్టాండ్‌స్టిల్‌లో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు కూడా సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన సంక్షోభంపై నిన్న విజయవాడలో సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఏపీ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. చర్చలు సఫలమయ్యాయని, నిరంతర సరఫరా కొనసాగుతుందని ఆయిల్ కంపెనీలు తెలిపినట్లు డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే సమావేశం తర్వాత కూడా పలు బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. సమస్యను వెంటనే పరిష్కరించి సాధారణ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పలు పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం వినియోగదారులు, రైతులు, వాహనదారులు టిన్నులతో బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వరి పంట కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రైతులు వరి కోత యంత్రాల సహాయంతో పంట మాసూళ్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే కోత యంత్రాలకు అవసరమైన డీజిల్ బంకుల్లో అందుబాటులో లేకపోవడంతో కోత పనులు అంతరాయం కలుగుతున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని నేపథ్యంలో రైతులు పండించిన పంటను ఎలాగైనా కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో డీజిల్ కొరత మరింత ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసిన రైతులు వరి కోత కోసం యంత్రాలపై ఆధారపడుతున్నారు. ఇప్పుడు వాటికి ఇంధనం దొరకకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

### మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షలు..డిశ్చార్జ్

### విషయం తెలిసి లోక్‌భవన్‌కు వెళ్లి బాబు పరామర్శ

**విజయవాడ,**

ఆంధప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. కడుపులో తీవ్ర నొప్పి రావడంతో ఆయనను విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. బెంగళూరు నుంచి విజయవాడకు రావాల్సి ఉండగా, ఆయన ప్రయాణిస్తున్న విమానం ఆలస్యమైంది. రాత్రి 12 గంటలకు చేరుకోవాల్సిన విమానం ఆలస్యంగా అర్ధరాత్రి 2 గంటల సమయంలో విజయవాడకు చేరుకుంది. అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తెల్లవారుఝామున సుమారు 4:30 గంటలకు గవర్నర్‌కు కడుపులో నొప్పి ప్రారంభమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వైద్య పరీక్షల అనంతరం మాణిపాల్ ఆసుపత్రి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. జర్నీ ప్రభావం, అర్ధరాత్రి ఆలస్యం కావడం లాంటి చిన్న కారణాల వలన అస్వస్థతకు గురైనట్టుగా తెలుస్తోంది.. అయితే కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. గవర్నర్ వైద్య పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు.. శస్త్రచికిత్స ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. ఇవాళ ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నాయని చెప్పిన గవర్నర్.. మరోసారి ఆసుపత్రికి వస్తానని చెప్పి వెళ్లిపోయారు.విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోక్ భవన్‌కు వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్వల్ప అస్వస్థత కారణంగా గవర్నర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసి, లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**అమరావతి,**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. గంజాయి పెంపకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహాలోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలిగారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తున్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు వేల డ్రగ్స్ కేసులు ఉన్నాయని.. అవి ట్రయిల్‌లో ఉన్నాయని గణాంకాలతో సహా డీజీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐ.జి రవికృష్ణతోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

### పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు

### అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

**కాకినాడ,**

ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా అక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోలవరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను



పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు. కుమ్మరిలోవలోని 472 కుటుంబాలకు తమ ప్రభుత్వం రూ.30.38 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడించారు. పోలవరం ఎడమ కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని నిమ్మల తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చౌటుప్పల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**న్యూస్ వార్ చౌటుప్పల్ ప్రతినిధి :**

చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ శాఖ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన తదనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ 2021 ఏప్రిల్ 27న తెలంగాణ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభించారని నేటికి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేసీఆర్ సారధ్యంలో 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని సాధించారని మళ్లీ ప్రజల అభీష్టం మేరకు వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని. ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ప్రజలకు స్వీట్లు, పండ్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి కొయ్యడ శేఖర్ యాదయ్య ఉడుగు మల్లేశం ఎండి మున్న తాడూరు పరమేష్ మునుకుంట్ల సత్యనారాయణ ఓదరి శ్యాంసుందర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**న్యూస్ వార్ చండూర్ ప్రతినిధి :**

చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం వారిచే అందించబడ్డ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించిన రత్నం ఫౌండేషన్

**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి :**

రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 45 రోజుల ఉచిత శిక్షణతరగతులను పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు రత్నం ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉచిత మెటీరియల్ ను చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి పావని రమేష్ విద్యార్థులకు అందచేశారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఎంసెట్, ఐఐటి, నీట్ లో మంచి ర్యాంకులు సాధించి రత్నం ఫౌండేషన్ వారికి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ మల్లేష్, విద్యార్థినిలు సురేఖ, సౌమ్య, శిరీష , సిరి మొదలైన వారు పాల్గొన్నారు



# చండూరులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చండూరు, న్యూస్ వార్ ప్రతినిది:**

బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలైన సందర్భంగా చండూరు మండల కేంద్రంలో సోమవారం నాడు పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించిన అనంతరం చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న మాట్లాడుతూ. ఆంధ్ర వలస పాలకుల దోపిడీకి గురవుతున్న తెలంగాణ ప్రజల్లో ఆత్మ అభిమానాన్ని తట్టి లేపి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడుపుతున్న తరుణంలో తెలంగాణ అస్తిత్వానికి వెన్నుదన్నుగా ఉండే రాజకీయ పార్టీ కావాలనే ప్రజల ఆకాంక్షల మేరకు 2001 ఏప్రిల్ 27న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హైదరాబాద్ లోని జలదృశ్యం వద్ద తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ స్థాపించారని ఆరోజు నుండి ఇవాళ్టికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. తదనంతరం జాతీయ రాజకీయాలలో కీలకమైన శక్తిగా వ్యవహరించేందుకై బీఆర్ఎస్ పార్టీగా ఈఉద్యమ పార్టీని ప్రారంభించి తెలంగాణ నీళ్లు, నిధులు,




నియామకాలు అనే అంశాలతో ప్రజాచైతన్యం కలిగిన రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేసి, దశాబ్దాల కలను 2014లో నిజం చేశారని, ఆ క్రమంలో ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నదని తెలియచేస్తూ తెలంగాణ ప్రజలకు, ఉద్యమకారులకు, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మండల పార్టీ నాయకులు పార్టీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా పాలనాధికారి

## స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా పాలనాధికారి సీ హెచ్ ప్రియాంక సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ ఫ్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన (డిజిటల్ సెల్ఫ్, పెనుమరేషన్) విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన



సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (రాజు×ఱ) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 09వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. అయితే, స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# బాలల భద్రత, రక్షణ సంక్షేమంపై జిల్లా అగ్రగామిగా నిలవాలి

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు....
- బాలల హక్కుల దర్శిని ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ....
- బాలల హక్కుల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణ.....

మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారంలో కలెక్టర్ వెల్లడి కౌన్సిలర్స్, యూత్ వెల్ఫేర్ అందించిన స్పోర్ట్స్ కిట్స్ క్రీడాకారులకు అందజేత బాలల భద్రత, రక్షణ సంక్షేమం పై జిల్లా అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్



అన్నారు. బాలల భద్రత రక్షణ, మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంక్షేమ శాఖ, పోలీస్ ఆధ్వర్యంలో యువతకు సంరక్షణ అనంతరం మద్దతు “ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ( సి సి ఎల్ ‘ ఎస్) నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాలు పై బడిన యువతకు మార్గదర్శనం, నివాసం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాల కల్పన అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ బాలల హక్కుల దర్శని ఎగ్జిబిషన్ ని ప్రారంభించి, అనంతరం పరిశీలించారు. బాలల సంరక్షణ భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ బాలల భద్రత సంరక్షణ మరియు మత్తు పదార్థాల నివారణ పై జిల్లాను అగ్రగామిగా నిలపాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను చరవాణిలకు దూరంగా పెట్టాలని , ఈ సంక్షేమ వారంలో మున్సిపాలిటీలో. వార్డులలో గ్రామాలలో ఈ కార్యక్రమం పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంలో పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని, యువత చెడు వ్యసనాలతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు బాలికలు చిన్నారులపై ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,